నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం పనిచేస్తా : ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ : సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సీనియర్ సిటిజన్స్ శుక్రవారం పట్టణ సీనియర్ సిటిజన్స్ ఫోరం నెలవారి సమావేశంలో హజరై ప్రసంగించారు. మీయొక్క అనుభవం చాలా గొప్పదని, మీ ఆలోచనలు మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి ఉపయోగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జగపతి రావు, నాగేశ్వరరావు, రాజసింహుడు, నాగభూషణం, అక్కినేని నారాయణ రావు, టి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆష్కరణ



నవతెలంగాణ- రాజాపూర్

నవతెలంగాణ దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను బీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి హైదరాబాద్ లోని తన నివాస గృహంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల విలేకరి చందర్,గిరిజన సంఘం మండలం ఉపాధ్యక్షులు హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిది : ఐద్వా



నవతెలంగాణ జడ్చర్ల

మహిళల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిది ఐద్వా మండల అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో గల జడ్పీ.హెచ్.ఎస్ జిల్లా ప్రజా పరిషత్ బాయ్స్ పాఠశాల పరిధిలో ఎంఈఓ మంజుల దేవి గారి ఆధ్వర్యంలో (ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం (ఐద్వా) మహిళా సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉండాల్సిన మహిళల హక్కుల కోసం వారి యొక్క సమస్యల కోసం భారతదేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ స్పందించే దిశగా ఉండాలన్నారు. అలాంటప్పుడే మహిళలకు వారికి కేటాయించబడ్డ హక్కులు, రిజర్వేషన్లు. సమాన హక్కులు సాధ్యమవుతా యన్నారు. నేడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను, నియంత్రించే విషయంలో దాడులకు పాల్పడుతున్న దోషులకు అండగా నిలుస్తున్నాయని అలాంటప్పుడు మహిళలకు రక్షణ కరువై ఎందరో మహిళలు కనుమరుగవుతున్నారని ఆమె మాట్లాడారు అలాంటి తరుణంలో ఐద్వా మహిళా సంఘాలతో మహిళలను కూడగట్టి మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టే దిశగా మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రజా పోరాటాల ద్వారా పరిష్కారం దిశగా ముందుకు సాగాలని ఆమె కొనియాడారు. ఈ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే జగన్, మండల కమిటీ నాయకురాలు దీపిక,జ్యోతి,రజిత,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ ద్వారానే సంక్షేమ పథకాలు

- ఎంపీ సీటు అధిష్టానంది తుది నిర్ణయం
- మాజీ ఎంపీ బీజేపీ జాతీయ నాయకులు ఏపీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



దేశంలోని ప్రతి గ్రామంలో వికసిత్ భారత ద్వారా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తున్నామని మాజీ ఎంపీ బీజేపీ పార్టీ జాతీయ నాయకులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో వికసిత్ భారత్ ప్రచార పోస్టల్ ఆవిష్కరించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడినారు. కేసీఆర్ విద్య వైద్యం తో పాటు అన్ని సంక్షేమ పథకాలకు సంభందించిన నిధులన్నీ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు తరలించారని ఆరోపించారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలను మరో సారి మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు.60 ఏళ్లలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు ఏం చేయలేని కాంగ్రెస్ ఇప్పుడు వచ్చి ఎలా చేస్తుందని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం అప్పులు చేసిందని ఆరోపించారు. బీజేపీ పార్టీయే రేపు రాబోయే ఎంపీ ఎన్నికల్లో 17 కు 17 ఎంపీ సీట్లులో బిజెపి నీ గెలిపిస్తేనే అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పాలమూరు ఎంపీ టికెట్ విషయంలో అధిష్టానందే తుది నిర్ణయం తెలిపారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు జిల్లా ఉపాధ్యక్షులు పి సత్యం ,కృష్ణ వర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఎస్ పాండురంగారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయశ్రీ, జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చు గట్ల అంజయ్య, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, వేణు, కే సతీష్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పొత్తులుంటేనే గెలిచే కిషన్ రెడ్డి రేవంత్ పై విమర్శలు తగవు

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి ఇతర పార్టీలతో పొత్తు ఉంటేనే గెలిచే నువ్వు, స్వతంత్రంగా ప్రజల సమస్యలపై పోరాడి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం తగవని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర అని వారు గుర్తు చేశారు. మిడ్జిల్ మండలంలో స్వతంత్ర అభ్యర్థిగా జడ్పీటిసి గా గెలిచి ఎమ్మెల్యేగా మల్కాజ్గిరి ఎంపీగా ప్రజా సమస్యల గొంతుగా చట్టసభలలో లేవనెత్తిన వ్యక్తి మా ముఖ్యమంత్రి అని అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఒక సింబల్ పై గెలవలేదని ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలిచిన చరిత్ర లేదని ఆయన ప్రశ్నించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అయిన రెండు సంవత్సరాల కాలంలోని పార్టీని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రి అయిన చరిత్ర రేవంత్ రెడ్డి అని వారు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో అనేక సార్లు రాతపూర్వకంగా కేంద్ర మంత్రులకు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసిన కేసీఆర్ మెప్పుకోసమే మీ పార్టీ మీ ప్రభుత్వం విచారణకు ఆదేశించలేదని వారు అన్నారు. తెలంగాణ ఎన్నికలలో బీసీ వాదం ముందుకు తెచ్చి బీసీ అభ్యర్థులను పోటీలో నిలిపి చివరకు గెలిపించుకోలేకపోయారని వారు అన్నారు. కుల సంఘాల మీటింగ్లు పెట్టి ఓట్లు అడిగిన ప్రజలు మిమ్ములను నమ్మలేకపోయారని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పైన రేవంత్ రెడ్డి పని విధానం పైన ప్రశ్నించే అర్హత మీకు లేదని వారు విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ పాల్గొన్నారు.

ప్రజా పాలన దిశగా.. అడుగులు

- వెల్లువెత్తునా దరఖాస్తులు
- గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటున్న ప్రజా ప్రతినిధులు
- నివృత్తి కాని సందేహాలు
- ఇచ్చిన గ్యారెంటీలు అమలు కోసమే ప్రజాపాలన
- పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల విషయంలో దూకుడుగా ఉంది. ఈనెల 28 నుంచి గ్రామాలల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోంది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులతోపాటు ప్రజాపతినిధుల సహకారంతో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వారం రోజులుగా గ్రామాలల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. బాంబే గుజరాత్ వంటి పట్టణాల నుంచి సొంత గ్రామాలకు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగస్వామ్యం కావాలని గ్రామాలకు తరలివస్తున్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2,500 చొప్పున సహాయం అందజేయనున్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక మహిళ ఈ పథకానికి అర్హులు. 500 లకే సిలిండర్ ఇవ్వనున్నారు. అయితే సిలిండర్ గ్యాస్ ఆర్థిక సహాయం కోసం రేషన్ కార్డ్ అవసరముంటుంది. గ్రామాల్లో ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాలు కావడం ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు లేకపోవడం తలనొప్పిగా మారింది. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వేరుగా చేసుకోవాలని చెబుతున్నప్పటికీ గడువులోగా రేషన్ కార్డులు వస్తాయో రావో నన్న విషయాలపై లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారు. ఆర్థిక సహాయం సైతం ఒకే ఇంటిలో ఇద్దరు మహిళలుంటే ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెప్పడం లేదు. రైతు భరోసా పథకం కోసం రైతులంతా దరఖాస్తు చేసుకుంటున్నారు. కౌలు రైతులు సైతం విడివిడిగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వ గైరాన్ బొమ్మలకు పట్టాలు లేవు. చిన్న చిన్న సమస్యలు పరిష్కారం చేయకుండా రైతు భరోసా పథకం అమలు చేయడం సాధ్యమయ్యే పని కాదు. ఇందిరమ్మ గుండ్ల పథకం కోసం లబ్ధిదారులు ఎగబడుతున్నారు. మాకు ఇల్లు లేదు అంటూ దరఖాస్తు తీసుకోవాలని అధికారులకు మొరపెట్టు కుంటున్నారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి సైతం రేషన్ కార్డు లింక్ చేయడం వల్ల కార్డు లేని వారు లబ్ధి పొందేందుకు అర్హత ఉండడం లేదు. వివిధ ప్రజా సంఘాల్లో ఉండి తెలంగాణ ఉద్యమంలో పనిచేసి కేసులైన వారు సైతం దరఖాస్తులు చేసుకుంటున్నారు. గృహజ్యోతి కింద 2 యూనిట్ల విద్యుత్ ఉచితం నెలకు రూ.400 పింఛన్ కోసం విడివిడిగా దరఖాస్తు చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. అంతేకాక గ్రామాల్లో వృద్ధాప్య గీత డయాలసిస్ బీడీ ఒంటరి మహిళ వితంతు చేనేత ఎయిడ్స్ హైలేరియా బీడీ కార్మికులు సైతం పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజా పాలన చేపట్టింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నిలిచిపోయిన పనులు ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి ప్రజాపాలన నిర్వహిస్తున్నట్లు నాయకులు చెబుతున్నారు. అయితే ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీల అమలుపై అనేక సందేహాలు వినిపిస్తున్నాయి. ఒకే అప్లికేషన్ లో ఒకరికే పింఛను అయితే మరో లబ్ధిదారుడికి ఎలా పింఛన్ అవకాశం కల్పిస్తారో చెప్పడం లేదు. రేషన్ కార్డు లేకుండా పథకాల అమలు కష్టమేందని చెబుతున్న పాలకులు రేషన్ కార్డు లేని వారికి పథకాలు ఎలా అమలు చేస్తారో చెప్పాలని కోరుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని పెద్ద కొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు.

సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించారు. తెలం గాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం అందాలన్న ఉద్దేశంతోనే ప్రజా పాలన నిర్వహిస్తున్నాం. ప్రజా పాలనలో లబ్ధిదారులు తమకు అవసరమైన యూనిట్లను గ్రౌండ్ చేసుకోవాలని కోరుతున్నాం. గత పాలకులు ఆత్మ గౌరవం లేకుండా వివక్షత పరిపాలించారు. అహంకారపూరితమైన ప్రజాప్రతినిధుల పోకడ వల్లే తెలంగాణలో ప్రత్యేక తీర్పు వచ్చింది. ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు గెలవడం గర్వ కారణం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం వల్ల అభివృద్ధి తో రాష్ట్రం ముందు వరసలో ఉంది.

సూర్య ప్రతాప్ గౌడ్
,ఎంపీపీ, పెద్దకొత్తపల్లి ,నాగర్ కర్నూల్ జిల్లా

ప్రతీ దరఖాస్తు ఫారంను క్షుణ్ణంగా పరిశీలించాలి : కలెక్టర్





నవతెలంగాణ- జడ్చర్ల

ప్రతి దరఖాస్తు ఫారం ను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డులోని ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం, ఆరు గ్యారెంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించడానికి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతీ దరఖాస్తు ఫారంను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కౌన్సిలర్,నాయకులు ఏర్పాట్లు చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రసీదులు ఇస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి, దేశావలిసతీష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ మీస్ హాజ్, మూడొ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీవీ గౌడ్, ద్యాపాఅశోక్ రెడ్డి, బొక్క రాఘవేందర్, రఘు, ఖానాపూర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హన్వాడ : మండలంలో ప్రజా పాలన దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిస్తే నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఖలీద్ దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పరిశీలించి నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులను వారి యొక్క వివరాలు నమోదు చేసేటప్పుడు వారికి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎంపీ చేయాలన్నారు. లేనిచో దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు రామాంజనేయులు, ఆంజనేయులు, శ్రావణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, ఎంపీడీవో ధనంజయ గౌడ్, తహసీల్దార్ కిస్తే నాయక్ కోరారు. నాయినోని పల్లి లో ఎంపీడీవో ధనంజయ గౌడ్ తిరుమలగిరి లో తహసీల్దార్ కిష్ట నాయక్ ,డిప్యూటీ తహసీల్దారు ఖలీద్ ,ఎంపీఓ వెంకటరెడ్డి ప్రజా పాలన దరఖాస్తులను పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగిలిన వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి వారికి అందజేయాలని సూచించారు. నాయినోని పల్లి తిరుమలగిరి గ్రామాలల్లో ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ జ్యోతి సందర్శించారు. వారికి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో సాధిక్, ప్రవీణ్ కుమార్ విద్యుత్ ఏఇ రామకృష్ణ, ఏఈఓ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరరావు, ఏఎన్ఎం విజయలక్ష్మి ,అంగన్వాడీ ఫాతిమా,ఆశా కార్యకర్తలు, వనజాక్షి కౌసల్య, పరమేశ్వరి, పలువురు ఉన్నారు.

జీపీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం 20 లక్షల వ్యయంతో నిర్మించబోతున్న నూతన పంచాయతీ భవనానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీలు ఏర్పడినప్పుడు నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్లెలకు బీటీ రోడ్లు. సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ .మాజీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి గుమ్మల్ల .వెంకటరెడ్డి .వెంకట్ నాయక్. హరి సింగ్ నాయక్ .గోపాల్ నాయక్ తోపాటు వివిధ గ్రామాల నుండి ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రాజాపూర్ మండలం బయలుదేరి వెళ్లారు.

విద్య సంస్కారమే ఇవ్వడమే కాదు గౌరవాన్ని పెంచుతుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్య సంస్కారం ఇవ్వడమే కాదు గౌరవాన్ని పెంచుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు సెట్విన్ సంస్థ మరియు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఆన్లైన్ ద్వారా కోర్సులు చేయడం వేరు ఉపాధి అవకాశాలు పొందడం వేరు అని ఆయన అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆఫ్లైన్ ద్వారానే శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారి విజన్ విద్య, వైద్యం, ఉపాధి మీదనే అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ గొప్ప విద్యా కేంద్రం గా మారుతుందని ఆయన అన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సంస్థ నిర్వాహకులు సాధిక్, మాధురి, సూరిబాబు, నాగేశ్వరరావు, బాయ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంత చారి, లెక్చరర్ నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేశాం..అప్పుల పాలయ్యాం

- చేసిన పనులకు నిధులు ఇప్పించండి
- సీఎంని కోరుతున్న సర్పంచులు.
- హడావిడిగా గ్రామాలాభివృద్ధి.. మా గోడు వినండి.
- ఈ నెలలో మా పదవి కాలం ముగియనున్నది.



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలున్నాయి. హడవిడిగా గ్రామపంచాయతీ భవనాలు .స్మశాన వాటికలు. రైతు వేదికలు,అండర్ డ్రైనేజీ,సీసీ రోడ్లు గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులను అధికారుల ఆదేశానుసారం పూర్తి చేశాం కానీ ఒక్కొక్క గ్రామపంచాయతీ సర్పంచ్ రూ10 -20 లక్షల వరకు అప్పులు చేసినట్లు సర్పంచుల చేప్పిన విషయం .మరి కొంతమంది సర్పంచులు తాళిబొట్టు తాకట్టు పెట్టి అప్పు తెచ్చి పనులు చేయించిన సంగతి విధితమే.. మరికొన్ని గ్రామపంచాయతీల సర్పంచులకు పరిశ్రమలు ఉండటంతో ఆ పరిశ్రమలు కొంతమేరకు డబ్బులను



గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేశారు. ప్రభుత్వం ఎస్టీఓ నుంచి సీక్రెట్ లాక్ చేయడంతో లావాదేవీలు జరగకపోవడంతో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచుల సంఘం నాయకులు



తెలిపారు. ఎస్టి ఓ లో గ్రామపంచాయతీ నిధులు ఉన్నట్లు చూపిస్తుంది. కానీ డ్రా కావటం లేదు.దీంతో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతూ అప్పుల పాలైనట్లు సమాచారం. పదవి కాలం పూర్తికావస్తున్న అప్పులు ఇచ్చిన వారు మా డబ్బులు ఎప్పుడు ఇస్తారని ఒత్తిడి చేస్తున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు అన్నారు. పదవి కాలం పూర్తయిన చేసిన పనులకు రికార్డు అయ్యాయి. వచ్చిన తర్వాత డబ్బులు ఇస్తామని సర్పంచులు చెప్తున్నారు. ఒక్కొక్క సర్పంచ్ కు ప్రభుత్వం 10 లక్షల నుండి 20 లక్షల వరకు సర్పంచ్లకు డబ్బులు రావాల్సిందని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | జనవరి 6, 2024 | www.navatelangana.com

బాల్య వివాహాలను అరికట్టాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : బాల్యవివాహాలు అరికట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సఖిసెంటర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు నివారించాలని తెలిపారు. ఫోక్సొ కింద ఎన్ని కేసులు నమోదయ్యాయని అడిగి తెలుసు కున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు కేసులు వారి దృష్టికి వస్తే నమోదు చేయాలన్నారు. జనవరి నుంచి డిసెంబర్ వరకు 101 కేసులు నమోదు కాగా రీ కౌన్సిలింగ్ 90, డీ ఐ ఆర్ 4, ప్రాసెస్‌లో ఏడు ఉన్నాయని తెలి పారు. పోలీసులు సహకరిస్తున్నారా లేదా అని అడిగారు. పోలీస్ వారి సహకారం తీసుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఏవైనా కేసులు ఉంటే నోటీసులు ఇచ్చి కేసు ఎఫ్ఐఆర్ చేయాలన్నారు. చైల్డ్ హెూమ్ లో 60 మంది విద్యార్థులు ఉన్నారని ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సఖి వారు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కేసులు ఉంటే ఫాలో చేయాలని ఆదేశించారు. డొమెస్టిక్ వయోలెన్స్ కేసులు ఎలా నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ వేణుగోపాల్ షీ టీం ఎస్సై, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ పరిషత్ ..
ఉమ్మడి మండల కార్యవర్గం ఎన్నిక



పెబ్బేరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు బ్రాహ్మణ కుటుంబాల్లో నిరుపేదలైనటువంటి వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామని వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జోషి , గోపి స్వామి తెలిపారు. గురువారం పెబ్బేరు మండల కేంద్రంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ఉమ్మడి మండల బ్రాహ్మణుల (పెబ్బేరు, శ్రీరంగాపురం) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మీదివేముల గురురాజాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా గోవర్ధం కృష్ణ ప్రసాద్, కోశాధికారిగా నాయకంటి వెంకటేశ్వర శర్మలతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర బ్రాహ్మణ సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా జిల్లా సంఘ సభ్యులు కృషి చేస్తారని తెలిపారు. కొన్ని గ్రామాల్లో నేటికీ బ్రాహ్మణులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారని, వారికి ప్రభుత్వంతో పాటు సంఘ సభ్యులకు కూడా సహాయ సహకారాలు అందించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు గౌరవ సలహాదారు ఎత్తం సుధాకర్ శర్మ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు పల్లా సాయి కుమార్ శర్మ, వనపర్తి జిల్లా బ్రాహ్మణ సమన్వయకర్త భక్షి శ్రీధర్ రావు, వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘ సీనియర్ సభ్యులు విరీవింటి అశోక్ శర్మ , మండల సభ్యులు రాంప్రసాద్, నవీన్ చార్యులు, మారుతి కులకర్ణి, చైతన్య చార్యులు,విజయ్ కుమార్, సురేష్ ఆచార్యులు, భువన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

- ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆర్ఎం రంజియా సహా మిశ్రా



వీపనగండ్ల : సకాలంలో రైతులు రుణాలు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పాటు కావాలని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆర్ఎం రంజి యా సహా మిశ్రా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకును ఆర్ఎం సందర్శించి బ్యాంకు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బ్యాంకులో రైతులకు రుణాలు, మహిళా సంఘం రుణా లు ఇతర రుణాల చెల్లింపులపై, వసూళ్లపై ఆరా తీశారు బ్యాంకులో నెలకొన్న పరిస్థితులను పంట రుణమాఫీ వివరాలు మేనేజర్ రవీంద్ర బాబును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుకు ఏటీఎం మంజూరు కావడం జరిగిందని, మిషన్ ఏర్పాటుకు పరిస్థితులను, వసతులను, పరిశీలించారు. ఈనెల చివర్లో ఏటీఎం ప్రారంభం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బ్యాంకులో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ అభి వృద్ధికి సహకరించాలని ప్రజలకు , రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఐఓబి బ్యాంక్ మేనేజర్ రవీంద్రబాబు, డిప్యూటీ మేనేజర్, శ్రీనివాస్, భార్గవి, క్యాషియర్ సంతోష్, అగ్రోజర్ మాధవచారి బీసీలు, మల్లయ్య తిరుపతయ్య మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామానికి ప్రతిరోజు బస్సు సౌకర్యం కల్పించాలని రేచింతల సర్పంచ్ సరోజ రాఘవేందర్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం నుంచి ఆత్మకూరు మండల కేంద్రానికి ప్రతిరోజు ప్రజలు, విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తుంటారని, అదేవిధంగా వివిధ గ్రామాలైన వీర రాఘవ పురం, తూంపలి, కతే పల్లి ,ఆరేపల్లి, తిప్పడం పల్లి , వివిధ గ్రామాలకు ప్రజలకు రవాణా సౌకర్యం కోసం ఏర్పాటు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు . అయితే ప్రస్తుతం విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం మాత్రం ఒక బస్సు నడుస్తున్నదని బస్సు మరికొన్నిసార్లు రేచింతల ,పెబ్బేరు వరకు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వనపర్తి డిపో మేనేజర్‌కి రిఫర్, రిక్వెస్ట్ రాశారు. అందుకు ఎమ్మెల్యేకి సర్పంచ్ సరోజ రాఘవేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుడికి అండగా ఉంటా : ఎమ్మెల్యే



పెద్దమందడి : మండలంలోని అమ్మపల్లి గ్రామా నికి చెందిన ముచ్చర్ల మా సన్న నివాసం ఉండే పూరిగుడిసె షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలి పోయింది. ఈ విషయం తెలుసు కున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి శుక్రవారం గ్రామానికి వెళ్లి బాధితుడి ఇంటిని పరిశీలించి అగ్ని ప్రమాదానికి కారణమైన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అందించే సహాయ సహకారాలు అందిస్తూ తనవంతుగా ఇల్లును నిర్మించి ఇస్తానని , బాధితుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ రమేష్ యాదవ్, ఎంపీపీ రఘు ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని అచ్చుతాపురం గ్రామ సీనియర్ బీ.ఆర్.ఎస్ కార్యకర్త అర్జునయ్య భార్య బాలమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫోన్ ద్వారా అర్జునయ్యను పరామర్శించి శుక్రవారం అంత్యక్రియల కోసం రూ.5000లుఅందజేశారు. ధైర్యంగా వుండాలని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ శారదా ఆశన్న నాయుడు, మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీను, చందాపూర్ కురుమూర్తి నివాళులర్పించారు.

మంత్రి జూపల్లిని కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమానికి పెంట్లవెల్లికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాము రాజశేఖర్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

'అభయహస్తం'కు దరఖాస్తులు చేసుకోండి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ - పెద్దమందడి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకుంటున్న అభయ హస్తం దరఖాస్తుల నుంచి గ్రామాలలోని చిట్టచివరి ఇంటికి సైతం లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దమందడి మండలంలోని వీరాయపల్లి, అల్వాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న ఆయన మహిళల నుంచి అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకే అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజాపాలన కార్యక్రమంతో దరఖాస్తులను స్వీకరిస్తుందని గ్రామంలోని ప్రతి ఒక్కరు అవసరమైన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నాయకులు దోచుకున్నారే తప్పా నిరుపేదలకు ఎలాంటి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చలేదని కేవలం మాటలతోనే అభివృద్ధి మంత్రం జపించారు.. తప్పా ఎవరికీ న్యాయం చేకూర్చలేదని అన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని సూచించారు. కార్యక్రమంలో వీరాయపల్లి సర్పంచ్ భాగ్యమ్మ పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, సర్పంచులు రాధాకృష్ణ, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, అల్వాల సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ భార్గవి రాజశేఖర్ శెట్టి, తహసీల్దార్ కిషన్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ఆత్మకూరు : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న 'ప్రజాపాలన' గ్రామ సభల్లో మక్తల్ ఎమ్మెల్యే పాల్గొ ని మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పేర్కొన్న విధంగా ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకే రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య బీమా పెంపు వంటి పథకాలు అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలం గాణ ఏర్పాటు ప్రకటన ఇవ్వడం జరిగిందని, తెలంగాణ ప్రజలను కాపాడ ఽకోవడం ముఖ్యమని భావించి తెలంగాణ ఇచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుతం అమలయ్యే పథకాలు అందరికీ అమలు అయ్యేటట్లు చేస్తామని, ఏమైనా ఇండ్లు మంజూరు అయినట్లయితే పేదరికంలో ఉన్నవారికి ముఖ్యంగా ప్లాస్టిక్ కాగితాలు కప్పుకొని ఉండేవారు ,గుడిసెలు , పెంకుటిల్లు ఉండే వారిని గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారికి ఇస్తారని భ్రమలో ఉండవద్దని అన్నారు. ఉపాధి నిమిత్తం గ్రామాలు పట్ట ణాలు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి సమాచారం అందించి వారి నుంచి కూడా దరఖాస్తు చేయించాలని సూచించారు. ఇట్టి దరఖాస్తులు ఆఖరి దరఖాస్తు వరకు తీసుకోవాలని అధికారులకు సూచించారు .ఇట్టి పథకాలు ప్రతి ఇంటికి ఒక లబ్ధి చేకూరే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు .ఆత్మకూరు డివిజన్ విషయంలో ప్రభుత్వంతో పోరాటం చేసి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మక్తల్ కూడా రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని సీసీ రోడ్లు, ,మినీ బస్సు డిపో , వీధిలైట్ల ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, రాబోయే రోజులలో మండలాన్ని కొత్త కొత్త రూపురేఖలతో చూస్తారని అన్నారు. అంతకుముందు తిప్పడంపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, కమిషనర్ నాగరాజు, టీపీసీసీ అధికార ప్రతినిధి ,రాష్ట్ర కల్లుగీత చైర్మన్ కే. నాగరాజు గౌడ్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్ల గొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తిప్పడంపల్లిలో జరిగిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీని వాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, సర్పంచ్ కృష్ణయ్య ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.









ఏదుల గ్రామాన్ని.. మండలం చేసేందుకు చర్యలు

వనపర్తిరూరల్ : రేవల్లి మండలం ఏదుల గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని వనపర్తి స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ఏదులలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండల కేంద్రం ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాలైన తహసీల్‌దార్, పోలీస్ స్టేషన్, గ్రామాల్లో తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాల్లో బస్సు గ్రామీణ అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేసుకుందామని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏదుల రిజర్వాయర్ ఏర్పాటులో అందినంత దోచుకున్నారే తప్పా ఏదుల రిజర్వాయర్ ద్వారా వనపర్తి నియోజకవర్గంలోని ఒక ఎకరానికి కూడా నీరు అందే అవకాశాలు లేవని అన్నారు. రిజర్వాయర్ ఏర్పాటుతో ప్రజా ప్రతినిధులు నాయకులు బాగుపడ్డా రే తప్పా ఏదుల గ్రామానికి చెందిన ఒక రైతు కూడా లబ్ధి చేకూరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుస్తుందని, ఎవరూ ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ 6 గ్యారెంటీ ల పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి 100 రోజుల్లో వారికి సంబంధించిన పథకం లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీలే కాకుండా తదితర సమస్యలు ఏవైనా ఉంటే అధికారులకు తెల్లకాగితంపై రాసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏదుల సర్పంచ్ నాగమణి , ఎంపీటీసీ నరేందర్, ఉపసర్పంచి మొగిలి ఆంజనేయులు , మాజీ సర్పంచ్ మొగిలి మాసన్న , మాజీ ఎంపీటీసీ వెంకటయ్య , కాంగ్రెస్ నాయకులు పర్వతాలు, క్లబ్ కాంగ్రెస్ నాయకులు పర్వతాలు, మాజీ సర్పంచ్ సత్య శివారెడ్డి , కాంగ్రెస్‌కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భారీ-చోరీ

- నాలుగు దుకాణాల్లో రూ.6 లక్షల నగదు చోరీ?
- క్లూస్ టీం తో తనిఖీ చేసిన పోలీసులు
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్పీ కే రక్షితమూర్తి





పెబ్బేరు : పెబ్బేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు భారీ చోరీకి పాల్పడ్డారు. రోడ్డుపై ఉన్న నాలుగు వ్యాపార దుకాణాల్లో దాదాపు ఆరు లక్షల నగదు అపహరించుకుపోయారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్టాండ్ పక్కన మార్కెట్ యార్డ్ వ్యాపార దుకాణాలు సాయి కిరాణం నిర్వాహకులు కమలాకర్ దుకాణంలో రూ. 30 వేల నగదు రూ.70 వేల విలువచేసే సిగరెట్ ప్యాకెట్లు చోరీ కాగా, శ్రీ రామా మెడికల్ జనరల్ స్టోర్ అజయ్ షాప్లో రూ.50వేల నగదు, వెంకటేశ్వర కిరాణం నవీన్ కుమార్ రెడ్డి దుకాణంలో రూ. 2 లక్షల 50వేల నగదు, శ్రీరామ ట్రేడర్స్ పురుగుమందుల దుకాణం లో రూ.1 లక్ష90 వేల నగదు చోరీ అయినట్లు బాధితులు తెలిపారు. శుక్రవారం ఉదయం దుకాణాలు తెరుచుకునే సమయంలో సెటర్ల లాకులు తొలగించడం గుర్తించి అందులో నగదు చోరీ అయిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. మూడు షెటర్లలో తాళాలు తీసి చోరీకి పాల్పడగా శ్రీ సాయి కిరాణంలో మాత్రం సెటప్ రాడ్లతో పైకి లేపి లోపలికి వెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ జగదీశ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం తో వేలిముద్రలు సేకరించారు. శుక్రవారం సాయంత్రం చోరీకి పాల్పడ్డ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి డిఎస్పి ఆనంద రెడ్డి పరిశీలించారు. స్థానిక ఎస్సైతో చోరీ జరిగిన విషయాన్ని సీసీ కెమెరాలు నమోదైన దృశ్యాలను అడిగి తెలుసుకున్నారు. నంబర్ ప్లేట్ లేని స్విఫ్ట్ డిజైర్ కారు లో వచ్చి చోరీకి పాల్పడినట్లు తెలిసింది. అర్ధరాత్రి ఒంటిగంట నుంచి మూడు గంటల ప్రాంతంలో చోరీ జరిగినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతున్నప్పటికీ ప్రధాన రహదారి బస్టాండ్ పక్కల నాలుగు దుకాణాల్లో చోరీ జరగడంతో వ్యాపార దుకాణం దారులు భయాందోళనలకు గురవుతున్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తిరూరల్ : నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి.. ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తాయని ప్రభుత్వపథకాలు ప్రజలకు అందేవిధంగా సహాయపడతాయని ప్రశ్నించే తత్వంతో పెను మార్పులు వస్తాయని అన్నారు. అదేవిధంగా సమాజంలో మంచిచెడులపై తెలియడం జరుగుతుందని అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన ఏర్పుల జమ్ములమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి రూ.5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు అధ్యక్షుడు గొడుగు రామకృష్ణ,ఉపాధ్యక్షుడు భాస్కర్ , సింగల్ విండో డైరెక్టర్ రొట్టెలఅంజితో కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశెట్టి రాములు, పెండెం కురుమూర్తి , కొత్తగొల్ల శ్రీనివాసులు , మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రాజు, మాల మన్యం, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, స్వర్ణకారుల సంఘం నాయకులు గాడి లక్ష్మీనారాయణ, లక్ష్మి కాంత్ రెడ్డి, గురు స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మృతిచెందిన వారికీ..
ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా


వనపర్తిరూరల్ : అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు పోర్టల్‌లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయిన అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ అందిస్తున్నదని సహాయ కార్మిక అధికారి బీ వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 2022 మార్చి 31 వరకు పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుల నామినీలకు రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నదని అంగవైకల్యం పొందిన కార్మికుడికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నదని ఆయన తెలిపారు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకోవాలని, ఈ దరఖాస్తులు కలెక్టరేట్లోని 214 రూ మ్ నంబర్ నందు సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో దరఖాస్తును 2024 ఫిబ్రవరి 19 లోపు సమర్పించాలని వారు తెలిపారు దరఖాస్తు తో పాటు మరణ ధ్రువపత్రం ఆధార్ కార్డు ఈశ్రం కార్డు ఎఫ్ఐఆర్ పంచనామా పోస్టుమార్టం రిపోర్ట్ వైద్య ధ్రువపత్రం నామినీ బ్యాంకు వివరాలు సమర్పించాలని దరఖాస్తు ఫారం మిగతా వివరాల కొరకు కార్యాలయ పనివేళల్లో రూమ్ నెంబర్ 214 నందు సంప్రదించాలని మిగతా వివరాలకు 9182709483, 903057 5939 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రేవంత్ సోదరుని కలిసిన భూమా కృష్ణవర్ధన్



మదనాపురం : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరు పతి రెడ్డిని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూమా శ్రీకృష్ణ వర్ధన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ అభివృద్ధి అంశాలపై, ఎన్నికల్లో నాయకుల, కార్యకర్తల పనితీరుపై వివరించారు.

ఆర్ఎంపీ, పీఎంపీల క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తిరూరల్ : ఆర్ఎంపీ , పీ.ఎం.పీ వెల్ఫేర్ అసోసియేషన్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఎంబీ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి ,పెద్దమందడి ఎంపీపీ పీ. రఘు ప్రసాద్. కర్నూల్ అమీలియా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ చాపేలు క్యాలెండర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీలకు 428 జీవో పాస్ చేయడం వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా మళ్లీ సమస్యలు ఎదుర్కోవడం జరిగిందని , మీ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఆర్ఎంపీ సమస్యలు , ట్రైనింగ్ విషయం మాట్లాడతామని మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆనంద్. జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న డానియల్, డాక్టర్ల సంఘం అధ్యక్షుడు జిల్లా నరేందర్ గౌడ్ . జిల్లా గౌరవ అధ్యక్షులు పురుషోత్తం .రాష్ట్ర నాయకులు స్వామినాయుడు, కృపాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి. అలిపిరి. టౌన్ అధ్యక్షుడు గంధం ప్రసాద్. జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ సురేష్ .జిల్లా కోశాధికారి విద్యాసాగర్ రెడ్డి . జిల్లా ప్రచార కార్యదర్శి యూ సుఫ్ .జిల్లా ఉపాధ్యక్షులు క్యామ యాదగిరి. అశోక్ కుమార్. వెంకటేశ్వర్లు. నరేం దర్ యాదవ్. జిల్లా నాయకులు నరేందర్ బాబు. ఆంజనేయులు .శ్రీశైలం. రాజ శేఖర్ వీరయ్య. సత్తార్. మక్బూల్ .శశి కుమార్ .జిల్లా మీడియా ఆంజ నేయులు, సహాయ మీడియా కేశవులు అన్ని మండలాల అధ్యక్ష కార్యవర్గం ఆర్ఎంపీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం, కంసాన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళల పై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో చదువుకోవాలని, చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదివి నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు. అలాగే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని , సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని సూచించారు. చిన్నతనం నుంచి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరకదారోఢ్యం, చురుకుదనం, తెలివి తేటలు పెరుగుతాయన్నారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని వాటితో అనార్థాలు ఎక్కువ జరుగు తున్నాయని, సెల్‌ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమోత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్ తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జనవరి 06. 2024 | www.navatelangana.com

మానవత్వం చాటుకున్న ఎంపీటీసీ

నవ తెలంగాణ- కోడేరు



మండల పరిధిలోని ఎత్తం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సాయిని శ్రీనివాసరావు మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే నాగర్కర్నూల్ లోని హిమాలయ హెూటల్ బయట తూడుకుర్తికి చెందిన ఓ వృద్ధురాలు ఆకలితో ఆలమటిస్తూ ఉండడాన్ని ఆయన గమనించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి కడుపునిండా భోజనం పెట్టించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎందరో పేదలు ఆకలితో అలమటిస్తూ ఎవరిని అడగలేక హెూటల్ల బయట ఉంటే అట్టి వారిని గమనించి కనీసం ఒక్కపూటైనా అన్నం పెట్టిస్తే మానవత్వం చాటుకున్న వారం అవుతామని ఆయన అన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సూచించారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. తొలిమెట్టును పకడ్బందీగా నిర్వహించాలని ప్రతి పాఠశాలలో తొలి మెట్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సులభతరమైన విద్యార్థులకు అర్థమయ్యేలా సులభతరమైన బోధనా పద్ధతులు పాటించాలన్నారు. తిమ్మాజీపేట పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి కాంప్లెక్స్ కార్యదర్శి జయపాల్ రెడ్డి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ,డైరిని ఆవిష్కరణ



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరధిలోని ఎంపీడీఓ కార్యాలయం లోని ఎంపీపీ ఆఫీస్ నందు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శుక్రవారం నవ తెలంగాణ డైరీ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రవి కుమార్ , గదారి చంద్రశేఖర్ , మీడియా మిత్రులు, నాయకులు పాల్గొన్నారు.

అదనంగా బస్సు సౌకర్యం ఏర్పాటు

నవతెలంగాణ కోడేరు

కోడేరు మండల కేంద్రానికి వనపర్తి నుంచి 9 గంటలకు బయలుదేరి 10:30 కు కోడేరుకు చేరుకునే విధంగా వనపర్తి నుంచి కోడేరుకు అదనంగా ఏర్పాటుచేసిన బస్సు సౌకర్యాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. మండల ప్రజల రవాణా సౌకర్యార్థం విద్యార్థులకు, ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా అదనంగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, నాగ శేషు, చలపతిరావు, నాగేష్, దూ రెడ్డి సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మిద్దె రామకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, శరత్, ఆది కొమ్ము దానయ్య, చామంతి రాజు, బాలరాజు యాదవ్, మహేష్, అదేవిధంగా సింగాయపల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, సురేష్, జగన్ లు ఉన్నారు.

నేడు ప్రజా పాలన

నవ తెలంగాణ- కొల్లాపూర్

పెండ్లి మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు ప్రధానమైన స్కీములు అమలు చేశామని, మిగతా వాటిని కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతీ నెలలో 15 రోజుల పాటు కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రతీ ఇంటికి తిరుగుతూ... ప్రతి ఒక్కరినీ కలిసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీనిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిజాయితీ, నిబద్ధతో పని చేసి ప్రజల మనసు గెలుచుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ తోపాటు , ఎమ్మార్వో ,ఇతర ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ- తాడూర్

తాడూరు మండల కేంద్రంలోని ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన సర్వ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఉపాధ్యాయులు సమరపాలన పాటించాలని పొలమూరు గ్రామ సర్పంచ్ నాగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నచోట ఒకరు వస్తే మరొకరు రావడంలేదని చదువుకంటే వారి సొంత పనులకు ఎక్కువగా శ్రద్ధ కనబరుస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా విద్య వ్యవస్థ తయారైంద అని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంఈఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఒకరు ఇద్దరు ఉన్నచోట ఎప్పుడో ఒక టైములు డిప్యూటేషన్ పై పంపించడం జరుగుతుందని అన్నారు సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ప్రత్యేక దృష్టి ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఉపాధి హామీలో సంవత్సరాలుగా చిన్న మొక్కలను పెద్ద పెద్ద చెట్లు గా పెంచితే రోడ్డుకు ఇరు పక్కల ఉన్న చెట్లను ఎలాంటి పర్మిషన్ లేకుండా నరికి వేస్తున్నారని వాటిని కాపాడవలసిన బాధ్యత ఎవరిదని సభా దృష్టికి తీసుకువచ్చారు కార్యక్రమంలో ఎంపీటీసీ సంధ రేణుక , తాసిల్దార్ ప్రమీల ఎంపీడీవో గంగమోహన్ జడ్పిటిసి రోహిణి వైస్ ఎంపీపీ శివలీల వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

కందనూలు : ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చ్ నుండి థియరీ పరీక్షలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలోనాగర్ కర్నూలు జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. భాగంగా నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు విచ్చేసి ఆకస్మిక తనిఖీ చేశారు. సిలబస్ కంప్లీట్ అయిన విద్యార్థులకు స్టడీ హవర్స్ నిర్వహణ, సైన్స్ మరియు ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ తరగతుల నిర్వహణపై సంబంధిత అధ్యాపకులకు ఆర్ట్స్ , సైన్సు మరియు ఒకేషనల్ అధ్యాపకులకు విడివిడిగా సమావేశం ఏర్పాటు చేసి యాన్యుయల్ అకాడమిక్ ప్లాన్ ప్రకారం సిలబస్ కంప్లీట్ , మార్క్స్ పోస్టింగ్ , టీచింగ్ డైరీ ల తనిఖీ చేసి తగిన సూచనలు , సలహాలు ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. మాధవి కళాశాల రికార్డులను వెరిఫై చేయించగా జిల్లా నోడల్ అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2024 డైరీని మరియు క్యాలెండర్, టేబుల్ క్యాలెండరు, నాగర్కర్నూల్ జిల్లా కార్యాలయం రాధా కృష్ణ భవన్లో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె రామచంద్ర రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి విశ్రాంత ఉద్యోగి డైరీ కొని భద్రంగా దాచుకోవడం తో పాటు వారికి అవసరమైనటువంటి ప్రభుత్వ ఉత్తర్వుల సమాచారాన్ని పొందడానికి డైరీ ఎంతో ఉపయోగపడుతుందని అవసరమైన సమాచారాన్ని సులభంగా పొందే విధంగా ఉపయోగించుకోవాలని సభ్యులకు రెండు వేల ఇరవై మూడు సంవత్సరం చక్కగా గడిచిందని, రాబోయే సంవత్సరంరెండు వేల ఇరవై నాలుగు చక్కగా జరగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ లతోపాటు కోశాధికారి వెంకట శెట్టి, మండల అధ్యక్షులు బుసిరెడ్డిసుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగందర్ రెడ్డి,వార్డెన్ చెన్నయ్య,పాండు నర్సయ్య,సాయి రెడ్డి, పాండు,శ్రీనివాసులు, కృష్ణయ్య వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మిథల్ అయ్యావారు సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దెల మనోహర్ అయ్యగారు అధ్యక్షతన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతులమీదుగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను క్యాంపు ఆఫీస్ లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాల సామాజిక వర్గ ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో అత్యున్నత స్థానానికి ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మండల జడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి,ఆకమోని సైదులు,గద్ద వెంకటయ్య,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి: మంత్రి

నవతెలంగాణ- కొల్లాపూర్

చదువు కేవలం జీవితంలో విజయం సాధించడానికి కాదని, జీవితంలో పరిపూర్ణత సాధించడానికి దోహదపడుతుందని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం సికింద్రాబాద్ పీజీ కాలేజ్ విద్యార్థులు గ్రామీణ, గిరిజన క్షేత్రస్తాయి పరిశీలనలో భాగంగా కొల్లాపూర్ కు రాగా మంత్రి శిభిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రశ్నించే తత్వం, ప్రతి అంశాన్ని హేతుబద్ధంగా విశ్లేషిం చడం, సృజనాత్మక, ఊహాత్మక భావస్వేచ్ఛ వంటి వాటిని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, వ్యాయామాలు చేస్తే శారీరక ఆరోగ్యం, యోగా చేయటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మరింత మెరుగవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ, గిరిజన క్షేత్ర పరిశీలన లాంటి కార్యక్రమాలు గ్రామీణ జీవితంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అపారమైన అనుభవాన్ని పొందేందుకు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు.



కొల్లాపూర్ పట్టణంలో పర్యటించిన మంత్రి

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలో ఆయన మార్నింగ్ వాక్ చేశారు. పట్టణంలో తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా నేరుగా తెలియజేయాలని సూచించారు. పలువురు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణం పరిశుభ్రంగా కనిపించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాధ్యతతో పని చేయాలని సూచించారు. పట్టణంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, వాటిని వేగవంతం చేయాలన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తనను గెలిపించిన ప్రజలకు చూపిస్తానని అన్నారు. తనకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ పాలనలో ప్రజల వద్దకే పాలన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తెచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని నక్కలపల్లి ఆదిరాల గ్రామాలలో ప్రజా పాలనలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన లో దరఖాస్తులు చేసుకొని లబ్ధి పొందాలని, అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు ప్రధానమైన స్కీములు అమలు చేశామని, మిగతా వాటిని కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యూసుఫ్ అలీ. ఎంపీడీవో కృష్ణయ్య ఆదిరాల సర్పంచ్ భాగ్యమ్మ కురుమయ్య ఉపసర్పంచ్ గోరంట్ల మల్లేష్, వార్డు సభ్యులు అలివేల నక్కలపల్లి సర్పంచ్ రాధ సుగుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోరింట్ల మల్లేష్, వార్డు సభ్యులు జెట్టి కురుమయ్య, మురారి కృష్ణయ్య, చింతకుంట శివలీల పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ఆరు గ్యారంటీల అభయాసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తాసిల్దార్ జే కే మోహన్ తెలిపారు. మండల పరిధిలోని ఎదిరేపల్లి తుమ్మలకుంట తండా హనుమాన్ తాండ గ్రామాలలో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. తాసిల్దార్ జెకే మోహన్ మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా అభయ హస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఫారాలు స్థానికంగా ఆయా గ్రామాలలో అధికారులు ఉచితంగా అందజేస్తారని ఆయన అన్నారు. అభయ హస్తం పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు అవసరమైన జిరాక్స్ కాపీలు జతపరిచి కౌంటర్ల వద్ద అందజేస్తే అధికారుల బృందం స్వయంగా పూర్తి వివరాలు దరఖాస్తు ఫారంలో నింపుతారని ఆయన అన్నారు. గత కొన్ని రోజులుగా అభయ హస్తం దరఖాస్తుల ప్రక్రియ సాఫీగా కొనసాగుతుందని ఈ నెల ఆరు తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఆయన తెలిపారు. స్థానికంగా అందుబాటులో లేనివారు ఇతర ప్రాంతాలలో ఎవరైనా ఉంటే వారికి సమాచారం ఇచ్చి ఆరు గ్యారంటీల పథకంలో దరఖాస్తు చేసుకునేలా స్థానికులు సహకరించాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాలలో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ ఎంపీ ఓ బ్రహ్మాచారి ఏవో కమల్ కుమార్ ఏఈ సాయన్న గౌడ్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బిజినేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలకు గిరిజన తండాల్లో గిరిజనులు దరఖాస్తులు గిరిజనులు శుక్రవారం నాడు చేసుకున్నట్లు చిన్న పేరు తాండ సర్పంచ్ సాలెమ్మ తెలిపారు. మండల పరిధిలోని చిన్న పీర్తాండ గ్రామపంచాయతీలో శుక్రవారం మండల అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సాలెమ అధ్యక్షత వహించారు.బిజినపల్లి తాసిల్దార్ శ్రీరాములు కార్యక్రమంలో సీఎం సందేశాన్ని చదివి వినిపించారు అనంతరం పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రజాపాలనలో దర ఖాస్తులు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి భూపతి రెడ్డి, ఆర్.ఐ.బాలరాజు ఇతర గ్రామస్థాయి అధికారులు గిరిజ నులకు దరఖాస్తులు ఎలా నింపాల వివరిస్తూ పథకాలకు అర్హులైన వారందరినీ సంబంధిత ధ్రువపత్రాలు జతపరిచ వారినుండి స్వీకరిం చారు. అంగన్వాడి, వెలుగు సిబ్బంది గ్రామ నాయకులు గోవిందు నాయక్ ,గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు,మహిళలు,గిరిజనులు, పాల్గొన్నారు.

వంగూరు : పేదల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండలంలోని తిరు మలగిరి గ్రామంలో ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభ యాస్తం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం అలా జరగకుండా మన ప్రాంతపు ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో నేను ఎమ్మెల్యేగా నిజాయితీతో అభివృద్ధి సాధిస్తానని ఆయన అన్నారు. అభ్యాసం దరఖాస్తులు ప్రతి ఒక్కరు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలలో ఏదో ఒక పథకం వర్తింప చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల యొక్క సమస్యలను తీర్చడంలో ముందు ఉంటానని తెలిపారు . నల్లమల్ల గడ్డపై నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లయ్య జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ప్రచార కార్యదర్శి పాండురంగారెడ్డి పరుశరాములు అల్వాల్ రెడ్డి రంగారావు రాజశేఖర్ రెడ్డి ,హరీష్ రెడ్డి , చెన్నయ్య , అచ్చంపేట అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ముత్యాల లక్ష్మారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి ,నారాయణరెడ్డి ,వెంకటయ్య యాదవ్ షేర్ ఖాన్ రఫీ, తాహసిల్దార్ కిరణ్మయి ,ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ శంకర్ నాయక్ ఆర్ఐ సుధారాణి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

బల్మూరు : ప్రజా పాలన గ్రామ సమావేశాలలో ఆరోగ్యానికి సంబంధించి దరఖాస్తులు జోరుగా అందుతున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని మంగళ కుంటపల్లి, పోలేపల్లి, వీర రాజీచిపల్లి, రాంనగర్ తండా, గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం అధికారులు నాయకుల సమక్షంలో జరిగింది. తాసిల్దార్ సలీముద్దీన్ ఎంపీడీవో దేవన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజలందరూ ఉత్సాహంగా ఆసక్తితో దరఖాస్తులను చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజా పాలనకు వచ్చి దరఖాస్తులను చేసుకోవాలని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, విద్యుత్ ఏఈ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు సర్పంచులు మండల నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి సేవా సమితి
నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెడ్డి భవనంలో2024 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు.. ఈ. కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని రెడ్డి సోదరులు ఐక్యతను చాటి మండల స్థాయిలో ఒక మంచి రెడ్డి భవనాన్ని నిర్మించుకోవడం సంతోషదాయకమన్నారు. ఇదేవిధంగా ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో రెడ్డి సేవా సమితి పాలు పంచుకోవాలని సూచించారు. రెడ్డి సామాజిక వర్గంలోని పేదలకు, ఏ విధంగా పేద విద్యార్థులకు చేయూతను అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులు కట్ట జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అచ్యుతా రెడ్డి, జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ లు రంగారెడ్డి,అనురాధ, సర్పంచులు సరిత, పుష్పావతి, నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జంగి రెడ్డి, రఘుపతి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన సాలమ్మ అనారోగ్యానికి గురికాగా మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 20వేల రూపాయల సహాయ నిధి చెక్కును శుక్రవారం ఎంపీపీ కొమ్ము మధు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య, మాజీ అధ్యక్షులు శ్రీను, కార్యదర్శి కొమ్ము గణేష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూజారి రామున్ని ఆదుకోవాలి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన పూజారి బీముడు వయసు 42 ఇతడు తన వ్యవసాయ పొలంలో వేరుశనగ పంటను వేశావు గత వారం రోజుల క్రితం విద్యుత్ ఖాతాని గురి అయ్యి గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ కుడి చెయ్యి కోల్పోయారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యేసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూజారి రామునికి భార్య బంగారమ్మ, పవన్ కుమార్, చరణ్ తేజ, అనే ఇద్దరు కుమారులు ఉన్నారని ఆయన తెలిపారు. పూజారి భీమునికి మూడు ఎకరాల మెట్ట భూమి కలదు బ్యాంకుల్లో బైట్ల అప్పులు చేసి చాలా ఇబ్బందుల్లో ఉన్నాడని ఈ పేద రైతులు ఆదుకొని ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం..

నవతెలంగాణ- వెల్దండ



41 రోజులపాటు అయ్యప్ప స్వామి మాల ధరించి శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ యాదవ్ , జియా గూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం స్వాములకు అన్నదానం చేశారు.

ఐదు గ్యారంటీలకు నేడే చివరి తేదీ

నవతెలంగాణ- తాడూరు

ఐదు గ్యారంటీలకు నేడే చివరి తేదీ అని ఎంపీడీవో గంగ మోహన్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలలో ఒకటి అమలు కాగా మిగతా 5 గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాల్సిన చివరి తేదీ నేడే అని దరఖాస్తు చేసుకొని వాళ్ళు ఉంటే ఈరోజు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఈ సమాచారాన్ని ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ ప్రజలకు తెలిసే విధంగా అందరికీ సమాచారం అందించాలని అన్నారు నేడు దరఖాస్తు చేసుకోని వాళ్లకు మళ్లీ నాలుగు నెలల తర్వాత అవకాశం వస్తుందని అందుకు అందరూ స్పందించి ఇప్పుడే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వము అందించే లబ్ధి పొందాలని ప్రకటనలో కోరారు.

మల్లంకుంటను మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని మల్లంకుంటను మినీ ట్యాంక్ బండ్ గా పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గుడ్ మార్నింగ్ అచ్చంపేట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మల్లం కుంట పరిసరాలను పరిశీ లించారు. పట్టణ ప్రజలందరూ పూర్తిగా సహక రించాలని విజ్ఞప్తి చేశారు. మల్లంకుంటను ఇరువైపులా మరింత పెద్దగా విస్తరించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి ఒక సంవత్సరం లోపల పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావడానికి కృషి చేస్తానని... మాటలు చెప్పడం కాదు చేసి చూపిస్తా అన్నారు. కాలనీవాసులు పట్టణ ప్రజలందరూ సహకరిం చాలన్నారు. ఇరిగేషన్ ఏఈ రమేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి రాజు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రఘురాం , కౌన్సిలర్ గౌరీ శంకర్, చందు, సీనియర్ నాయకులు వేరే శ్రీనివాసులు , రమేష్ , కబలవై శేఖర్, తిరుపతయ్య గౌడ్ , మహిళా నాయకులు శారదమ్మ , తదితరులు ఉన్నారు.



బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించాలి

- భక్తులకు సౌకర్యాలు కల్పించాలి
- సింగోటం శ్రీలక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష

నవతెలంగాణ- కొల్లాపూర్

సింగోటం శ్రీలక్ష్మీనర్సింహా స్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. జనవరి 15 నుంచి జరగనున్న సింగోటం శ్రీలక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వామివారి పుష్కరిణి, పారిశుద్ధ్యం, పార్కింగ్, లైటింగ్, నీటి సరఫరా, రవాణా సదుపాయాలు కల్పించాలన్నారు.అనంతరం ఆలయ క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు.



బ్రహ్మోత్సవాల వివరాలు

ఈ నెల 15 నుంచి శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 16న అభిషేకం మహోత్సవం, బ్రహ్మోత్సవ సంకల్పం, గణపతి పుణ్య హావచనం, అఖండ స్థాపన, నవగ్రహ వాస్తు ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట పానాధి కార్యక్రమాలు కొనసాగనున్నాయి. 17వ తేదీన బ్రహ్మోత్సవం, సింహ వాహన సేవ, 18న బ్రహ్మోత్సవాల్లోప్రధాన ఘట్టమైన బ్రహ్మోత్సవం తేరు, రథోత్సవం, 19న అమ్మవారి అభిషేక ఉత్సవం, రాత్రి 7 గంటలకు స్వామివారి పుష్కరిణిలో తెప్పోత్సవం, 20న ప్రత్యేక శేష వాహన సేవ, 21న హంస వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి

ఊట్కూర్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుంతల వీధికి చెందిన ఒక మహిళకు కోవిడ్ పాజిటివ్ వచ్చినందున మధ్యాహ్నం వారికి మందులు ఇచ్చి వారం రోజులు హెూం ఐసోలేషన్‌లో ఉండాలని సూచించారు. ఎవరికీ కాంటాక్ట్ కావద్దని, కుటుంబ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు . అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఫ్రైడే కచ్చితంగా పాటించాలన్నారు. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు నర్సింహులు ,ల్యాబ్ టెక్నీషియన్ బాలరాజ్ ,ఆరోగ్య కార్యకర్త కవిత , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి : కలెక్టర్



జోగులాంబగద్వాల : హైదరాబాద్‌లో జరిగే స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవల్లి మండలానికి చెందిన కేజీబీవీ విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో స్పోర్ట్స్ ఇంచార్జి అధికారులకు ,విద్యార్థులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్, మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం (06-01-2024)న జరగబోయే స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో మంచి ప్రదర్శన ఇవ్వాలని అన్నారు. ఉండవల్లి కేజీబీవీ విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. యూత్ ఫెస్టివల్లో పాల్గొనబోయే 60 మంది విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న స్టేట్ యూత్ ఫెస్టివల్లో జోగుళాంబ గద్వాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా అధికారి ఆనంద్ , కేజీబీవీ ఇన్‌చార్జీ అరుణతార పాల్గొన్నారు.

దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో స్వీకరించిన అభయహస్తం ఆరుగ్యారంటీల దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ (డిజిటలైజేషన్) చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ సమావేశపు హాల్‌లో ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ విధివిధానాలపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మాస్టర్ ట్రేనర్లచే ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జోగుళాంబ గద్వాల జిల్లాల్లోని వివిధ గ్రామ, మున్సిపాలిటీలలో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తులను తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తుల సమాచారాన్ని కంప్యూటర్ లో డేటా ఎంట్రీ చేయాలనీ , ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటి పథకాలు ప్రతి పేద వాడికి చేరేలా ప్రతి లబ్దిదారుడు లబ్ది పొందేలా రైతు భరోసా , ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి ,మహలక్ష్మి, చేయూత పథకాలను చివరి వ్యక్తికి చేరే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. డేటా ఎంట్రీ కరెక్ట్‌గా చేయనిచో ఆరు గ్యారంటీల స్కీం లబ్దిదారులకు అందదని, దరఖాస్తు దారుల సీరియల్ నెంబర్, యునిక్ ఐ డీ ని అప్లికేషన్‌లో రాసి ఎక్సెల్ షీట్‌లో పొందుపరచాలని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్ నెంబర్ పూర్తి వివరాలు కరెక్ట్ గా ఎంట్రీ చేయాలన్నారు. 350 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు జిల్లాలో ఉన్నారని, ఒకరోజుకు డేట ఎంట్రీ ఆపరేటర్లు ఎన్ని దరఖాస్తులు డిజిటలైజేషన్ చేయగలరో సమాచారం తెలియజేయలన్నారు. డేటా ఎంట్రీ వివరాలను ఆన్ లైన్ లో డిజిటలైజేషన్ సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఎం.పీడీ.ఓలు, ఎం.పీ.ఓలకు సూచించారు. ప్రతి దరఖాస్తుకి మొబైల్ ఓ.టీ.పీ వస్తుందని, మాస్టర్ ట్రైనర్లచే వాట్సప్ గ్రూప్ చేసుకొని ఏవైనా సందేహాలుంటె మాస్టర్ ట్రైనర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. లబ్ధిదారులు సమర్పించే దరఖాస్తులలో ఏ కాలమ్స్ ఎంచుకున్నారో ఆ కాలాన్నికరెక్ట్‌గా ఎంట్రీ చేయాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలనలో ఇప్పటివరకు దాదాపు 1.5 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డిజిటలైజేషన్ చేసిన దరఖాస్తులన్నింటిని 17వ తేదీ తర్వాత సంబంధిత శాఖల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని అన్నారు. నిర్దేశిత గడువులోపు దరఖాస్తు వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్ , చీర్ల శ్రీనివాసులు, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ , మాస్టర్ ట్రైనర్ రమేష్, మండల అధికారులు , డీపీఓ శ్యాం సుందర్‌సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తులను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి..

నారాయణపేటటౌన్ : ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొరలకుండా వెబ్ సైట్లో నమోదు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ సింగారం క్రాస్ రోడ్ దగ్గర లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1,45,618 మంది ప్రజాపాలన దరఖాస్తులను వెబ్ సైట్ లో నమోదు చేసేందుకు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 382 మంది ఆపరేటర్లు ఉన్నారని, ప్రతిరోజు షిఫ్టులలో డాటా ఎంట్రీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని, ఒక్క టీం ప్రతి రోజు 60 దరఖాస్తులను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. దరఖాస్తులన్నింటినీ ఈనెల12 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్లను పూర్తి జాగ్రత్తతో తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు ఒక్కటి కూడా గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. దరఖాస్తు నమోదు చేసిన తర్వాత వచ్చే యూనిక్ నంబర్ ను రెడ్ పెన్నుతో దరఖాస్తు పై భాగంలో రాసి పై దరఖాస్తు చివరి భాగంలో ఎంట్రీ చేసిన ఆపరేటర్ పేరు సంతకం చేయాలని సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి పనులు ప్రారంభించాలని అన్ని సెంటర్లలో అవసరమైన స్పీడ్ గా పనులు పూర్తి చేసేందుకు ఇంటర్నెట్ సదుపాయంతో పాటు నిరంతర విద్యుత్తు సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పనులన్నింటినీ నాణ్యతతో వేగవంతంగా గడువులుగా పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డాటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం డాటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లా సంబంధిత అధికారులు ,కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డులేని ఊరంటూ ఉండకూడదు

- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేటటౌన్ : నారాయణపేట నియోజకవర్గంలో రోడ్డు లేని ఊరంటూ ఉండకూడదని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రహదారి సౌకర్యం లేని గ్రామాలు, గిరిజన తండాల జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఇప్పటివరకు జరిగిన పనులు, జరుగుతున్న పనుల వివరాలను సిద్ధం చేయాలన్నారు. టెండర్లు పూర్తయినా ఇంకా పనులు ప్రారంభించని వాటిని రద్దుచేసి కొత్త టెండర్లను పిలవాలని సూచించారు. కోయిల కొండ మండలంలో సాగుతున్న రోడ్ల పనులపై ఎమ్మెల్యే ఆరాతీశారు. దామరగిద్ద మండలంలోని నర్సపూర్ నుంచి ఉలిగుండం కు వెళ్ళే రహదారి పరిస్థితి దారుణంగా ఉందని, ఆ రహదారికి సంబంధించి టెండర్లు పూర్తయితే వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. నియోజకవర్గంలో శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్స్ పొందిన రోడ్ల టెండర్ల జాబితా తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. పదేళ్ల నుంచి ఏం జరిగిందో పక్కన పెట్టి ఇక నుంచి జరిగే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కోయిలకొండ మండలంలో ప్రారంభం కాని రోడ్ల పనులన్నీ రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం ఉండాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు కొడంగల్ , నారాయణపేట రెండు కళ్లు అని చెప్పారని, అది గుర్తు పెట్టుకుని అధికారులు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నిధులు తెచ్చే బాధ్యత నాదని అన్నారు. పనులు చేయించే కర్తవ్యం మీది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికార్లకు సూచించారు. రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి ప్రగతి పనులను పరుగెత్తించాలన్నారు. పదేళ్ల ఏం జరిగిందో తనకు అవసరం లేదని, ఇప్పుడు మాత్రం అధికారులకు పని రెట్టింపు అవుతుందని చెప్పారు. 20 సంవత్సరాల భవిష్యత్ కార్యచరణతో ముందుకు సాగాలన్నారు. నారాయణపేట మండలంలోని తిర్మన్ దేవునిపల్లి గుడి వరకు రహదారిని ఏర్పాటు చేయాలన్నారు. మరికల్, పల్లె గడ్డ, మాధ్వార్ లో పూర్తి అయిన పంచాయతీల భవనాలను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. దామర గిద్ద మండలంలో మూడు గ్రామపంచాయతీ బిల్డింగుల శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. మిగతా మండలాలలో పూర్తయిన పంచాయతీ భవ నాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలోని పాత పంచాయతీ భవనాలకు మరమ్మతులు చేయించి వాటిని అంగన్వాడీ కేంద్రాలకు వినియోగించాలన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రూ.కోటి వ్యయంతో మంజూరైన సేవాలాల్ భవన్ నిర్మాణానికి సంబంధించి పనులు పొందిన కాంట్రాక్టర్ అగ్రిమెంట్ కాలం ముగిసిందని స్థానిక ఏ ఈ ఎమ్మెల్యే కు తెలపగా, కొత్త టెండర్లు పిలవాలని ఆమె ఆదేశించారు. మరికల్ బస్టాండ్ ఆధునీకరణకు మంజూరైన రూ.1.75 లక్షల పనుల టెండర్ పొందిన కాంట్రాక్టర్ ఇప్పుడు ఆ పనులు చేయలేనని పత్రం రాసి ఇచ్చారని మరికల్ ఇంచార్జి ఏఈ తెలపగా, వాటికి కూడా కొత్త టెండర్లు పిలవాలని ఎమ్మెల్యే సూచించారు. వీటితో పాటు దన్వాడ మండలంలో కొనసాగుతున్న రోడ్ల పనులు, ప్రారంభించాల్సిన పనుల వివరాలను ఇవ్వాలని ఆమె సంబంధిత ఏఈ ని ఆదేశించారు. ఈ నెల 28 వరకు నియోజ కవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అవసరమైన రోడ్ల నిర్మాణాల పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పీఆర్ ఈ ఈ హిర్యా, డిప్యూటీ ఈ ఈ, లు నరేందర్, బాబురావు, కోయిలకొండ డిప్యూటీ ఈ ఈ సురేందర్ రెడ్డి, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున ఎమ్మెల్యేను కలిసి బొకే అందించి సన్మానించారు. అనంతరం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యా యులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం తపస్ రాష్ట్ర నాయకులు బాలరాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి నరసింహ మాట్లాడుతూ 317 జీవో గురించి, సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, నర సింహ, రాకేష్, రామ్మోహన్, జిల్లా నాయకులు నాగార్జున, వెంకట్రాములు, నర్సింహులు, నర్సిరెడ్డి, సురేష్, నరేష్, శ్రీశైలం, రామాంజనేయులు,లక్ష్మినారాయణ, వెంకట్రాములు, శిరీష, రమా మహేశ్వరి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కోస్గి : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న 6 గ్యారంటీల పథకం, పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో శుక్రవారం ఇద్దరూ బీఆర్ఎస్ కౌన్సిలర్లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కడాను ఏర్పాటు చేయడం జరిగిందని, అందు కోసం ప్రత్యేక అధికారులు సైతం నియమించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ రూపురేఖలు వేగంగా మారుతాయని అన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడి పని చేయాలని, కోస్గి మున్సిపాలిటీలోని 11వ వార్డు కౌన్సిలర్ బాలేష్, 12వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ శ్రీనివాస్ లు కాంగ్రెస్ లో చేరారని తెలిపారు. ఇందులో మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్, కోస్గి మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జరాములు, వైస్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, కౌన్సిలర్లు భాను నాయక్, ఇద్రిస్, గోవర్ధన్ రెడ్డి, బాల్రాజ్, తుడుం శ్రీనివాస్, అన్న కిష్టప్ప, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీపీ



మల్దకల్‌లో..

మల్దకల్ : మండలంలోని పాల్వాయి, ఎల్కూర్ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన' గ్రామసభను ఎంపీపీ వై.రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వై.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడ్తున్న 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు కంకణ బద్ధులుకావాలని అన్నారు. అదేవిధంగా ఆయా సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు అధికారులు ఇచ్చిన రశీదును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీ వై.రాజారెడ్డిని సర్పంచ్ శివరామిరెడ్డి, ఎంపీటీసీ యశోద జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎస్.రంజిత్ ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీఓ జి.కృష్ణయ్య, మండల ప్రజాపరిషత్ సూపరింటెండెంట్ నర్సన్న, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ, గిర్దావార్ నాగిరెడ్డి, పాల్వాయి సర్పంచ్ శివరామి రెడ్డి, పాల్వాయి ఉపసర్పంచ్ ఎస్. రంజిత్, పంచాయతీ కార్యదర్శి అయ్యపు రెడ్డి, ఎల్కూర్ సర్పంచ్ రాధలీల, ఎల్కూర్ మండల కో ఆప్షన్ సభ్యుడు హైదర్ అలీ, ఎంపీటీసీ అంజనేయులు, ఎల్కూర్ గ్రామ కార్యదర్శి అంజనేయులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

గట్టు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తప్పెట్లమోర్స్ గ్రామంలో ఎంపీపీ జే. విజయ్‌కుమార్ ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్ధిదారుల నుంచి స్వీకరించి అధికారులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలైన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా , ఇందిరమ్మ ఇండ్లు , గృహజ్యోతి, చేయూత పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలని నింపి సంబంధిత అధికారులకు అందజేసి దరఖాస్తు రశీదును తీసుకొని జాగ్రత్తగా భద్రపరుకోవాలని సూచించారు. త్వరలో వాటిని ఆన్లైన్ చేసి చేసి ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఈ గ్రామాలకు పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేసి త్వరగా ఇల్లు మంజూరైన మంజూరీ పత్రాలు ప్రభుత్వం త్వరగా అందజేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేస్తున్న సమయంలో ఏవైనా సందేహాలుంటే కౌంటర్ దగ్గర ఉన్న అధికారిని అడిగి సంబంధిత పత్రాలను జతపరిచి ప్రతి ఒక్కరూ దరఖాస్తు ఫారాలను అందజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య గౌడు, ఎంపీటీసీ సభ్యురాలు ,పారిజాతమ్మ ,ఉప సర్పంచ్ దేవమ్మ, తహసీల్దార్ ధనుంజయ ,బీఆర్ఎస్ నాయకులు , గద్వాల తిమ్మప్ప గౌడు , మాజీ సర్పంచ్ అశోక్, జమ్మన్న , లోకప్ప ,తిమ్మప్ప , బత్తలయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' గ్రామసభల తనిఖీ

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు బస్తి దవఖాన నందు ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమ్మాన్ని పరిశీలించి సీరియల్ నెంబర్ ప్రకారం గా దరఖాస్తులను చెక్ చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో 24 వ వార్డులో ఎంత జనాభ ఉందని, ఎన్ని కౌంటర్లు పెట్టారని, ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను మున్సిపల్ కమిషనర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపిస్తున్నారా అని అడిగారు. దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు, అధార్ కార్డ్ జిరాక్స్ లు జత చేసి అట్టి ఫారాన్ని కేటాయించబడిన కౌంటర్లలో తీసుకోవాలని, ప్రజల నుండి తీసుకున్న దరకాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రజల నుండి తీసుకునే దరకాస్తులను , రిజిస్టర్ లో నమోదు వివరాలను పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తులు అందుబాటులో ఉంచారా, దరకాస్తులు స్వీకరించిన అనంతరం రసీదు ఇవ్వాలన్నారు. వార్డు లో 600 కుటుంబాలకు గాను 500 దరఖాస్తు లు వచినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. 90 శాతం దరఖాస్తుల స్వీకరణ జరిగిందన్నారు. ప్రజాపాలన కార్యక్రమం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్ , చీర్ల శ్రీనివాసులు , ఆర్.డీ.ఓచంద్రకళ, మున్సిపల్ కమిషనర్ నరసింహ ,సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



గట్టులో..



జోగులాంబ గద్వాల్‌లో..

పరీక్షలకు సంసిద్ధం చేయాలి

- జిల్లా విద్యాధికారి హృదయరాజు



మల్దకల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిలబస్ ఇప్పటికే పూర్తి చేయాలని విద్యార్థులకు ముఖ్యమైన ప్రశ్నలను ఇచ్చి ప్రత్యేక స్టడీఅవర్‌లు పెడుతూ... పరీక్షలకు సన్నద్ధం చేయా లని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. కళాశాల ఉత్తీర్ణత బాగా పెంచాలని , విద్యార్థులు మంచి ఉత్తీర్ణ తతో పాసైనప్పుడు మాత్రమే మళ్లీ తిరిగి కళాశాల అడ్మిషన్లు పెరుగు తాయని సూచించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. రమేష్ లింగం, ఏఓ హరిలాల్, అధ్యాపకులు నర్సింలు, రామాంజనేయులు గౌడ్,గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, దేవసేనారెడ్డి, శ్రీనాథ్, తిమోతి, జయరాం, రవి ప్రకాష్ శెట్టి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేద్రంలోనే కార్మిక శాఖ.. కార్యాలయం ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు

వనపర్తి : వనపర్తి జిల్లా కేద్రంలోనే జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ ముఖ్య నాయకుల సమావేశము ఎం. రాజు అధ్యక్షతన సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. వనపర్తి జిల్లా కేద్రంలోనే జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ దావకాన ఏర్పాటు చేయాలని ,మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, స్కీం వర్కర్లు అంగన్వాడి, ఆశ వర్కర్లు, ఐకెపి వివో ఏలు, 104 ఉద్యోగులు , స్వీపర్స్ , ఎ . ఎన్.ఎం తదితర రంగాల కార్మికులు గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల నోటిఫికేషన్కు ముందు సమ్మె పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. హమాలీలకు భవన నిర్మాణ కార్మికుల వలె సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ,ప్రమాద బీమా సౌకర్యం ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. అసంఘటిత కార్మికులు ఇతర అన్ని రంగాల కార్మికులకు సమగ్ర శాసనం చేసి అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకునే వాళ్ళందరికీ కార్మికులందరికీ ఐదు గ్యారంటీలు అమలు చేయాలని కోరారు.కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎం రమేష్, గంధం మదన్, సూర్య వంశం రాము పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలం గంగన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శివగంగపురం శివారులోని రెండు పూరి గుడిసెలు ప్రమాద వశాత్తు అగ్నికి ఆహుతై రూ.10లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. దీంతో గుడిసె వాసులు నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన గుడిసెలను పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకో వాలని తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే కుటుంబ సభ్యులను ప్రభుత్వం తరపున ఆదుకొనే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, అన్నీ విధాలుగా అండగా ఉంటామని బాధితులకు భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంబు రామన్ గౌడు, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, ప్రతాప్‌రెడ్డి, రాజేష్, వెంకటన్నగౌడ్, నర్సిం హులు, కృష్ణ, గోపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన వాగుబాయ్ బడేసాబ్ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గట్టు ఎంపీపీ జే. విజయ్‌కుమార్‌కు శుక్రవారం స్వగృహానికి వెళ్లిన పార్థి వదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ వెంబడి బీఆర్ఎస్ నాయకులు ముని చంద్రగౌడ్, నర్సింలు, శంకర్ రెడ్డి, దాసరి బజారి, శివప్ప ,గూరన్న గుడిసె నరసింహులు , వడ్డే తాయన్న, వడ్డే హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వాహనాల సర్వీసింగ్ ర్యాంపునకు భూమిపూజ

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ వాహనాలకు సర్వీసింగ్ చేయడానికి వాహనాల సర్వీసింగ్ ర్యాంప్ ఏర్పాటుకు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతం, అదనపు ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు వాహనాలు రిపేర్లు ఉండరాదని వెంటనే వాటిని మరమ్మతులు చేయించి కండిషన్లో ఉంచుకోవాలని, వాహనాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిరోజు క్లీనింగ్ చేయాలని సూచించారు. జిల్లా పోలీసులు రెస్ట్ సమయంలో క్రీడలు ఆడాలని వారి కొరకు వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలీసులు ఒత్తిడిని తట్టుకోవడానికి క్రీడలు ఆడాలని ప్రతి ఒక్కరు ఫిట్ గా ఉండాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే పక్కాగా విధులు నిర్వహించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ప్రతిరోజు స్పెషల్ పోలీసులకు పిటి నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ. శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఎస్ఐలుశివశంకర్, లలిత, ఆర్ముడురిజర్వు పోలీసులు పాల్గొన్నారు.



డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణకు అభినందనలు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



అచ్చంపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, పూల బోకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే గా మీరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి పర్వతాలు కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ ,ఆంజనేయులు, సీపీఐ(ఎం0 అచ్చంపేట మండల కార్యదర్శి మల్లేష్ బల్మూరు మండల కార్యదర్శి శంకర్ నాయక్ వంగూరు మండల కార్యదర్శి బాలస్వామి పునువంతల నాయకులు నాగరాజు బాలు రాయుడునాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుజాత

నవతెలంగాణ-తాండూరు రూరల్



నేడు 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఐదోవ తరగతి విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్ చివరి తేదీ శనివారంతో ముగుస్తుందని పెద్దముల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, జనరల్ విద్యార్థులు ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

నానాజీపూర్‌లో మద్యం బాటిళ్లు పట్టివేత

- నిందితునిపై కేసు నమోదు
- 29 బీర్లు, 61 మద్యం బాటిల్ల పట్టివేత

నవతెలంగాణ-శంషాబాద్

చట్ట విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి మద్యం బాటీల్లు స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని నానాజీపూర్ గ్రామంలో ఎడ్ల మహేందర్ శ్రీ లక్ష్మీనరసింహ కిరాణా అండ్ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఇందులో అయన చట్ట విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నట్టుగా పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్ఐ ఎం. భాస్కరరావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి ఎస్పీఓ విజయ్ శంకర్ కలిసి సంయుక్తంగా కిరాణా దుకాణంలో ఉదయం 11:30 గంటలకు సోదాలు నిర్వహించారు. తోని ఒక గదిలో 29 బీరు సీసాలు, 61 ఓటర్ ఆఫ్ ఫుల్ బాటిల్ల మద్యం కనిపించింది. వెంటనే మధ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు సమక్షంలో సీజ్ చేశారు. నిందితునిపై పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఇస్తేమా' ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలన





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని న్యామాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఇస్తేమా ఏర్పాట్లను ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి ప్రాంతంలో ఇంత పెద్ద ఇస్తెమా ఏర్పాటు చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దాదాపుగా రూ.2 కోట్ల 50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నుంచి మైనార్టీ సోదరులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారని వెల్లడించారు. అందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా నీటి సమస్య లేకుండా ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాల్ మైసమ్మ ఆలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం





- ఒక్కరు అక్కడికక్కడే మృతి
- నందివనపర్తికి చెందిన వ్యక్తి మాలుకె వెళ్తుండగా ఘటన
- ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా ఢీకొట్టిన దేవరకొండ ఆర్టీసీ బస్సు
- కేసు నమోదు చేసిన యాచారం పోలీసులు

నవతెలంగాణ-యాచారం

ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాల్ మైసమ్మ గుడి దగ్గర శుక్రవారం జరిగింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నంది వనపర్తికి చెందిన రైతు నాగలపల్లి రామ్‌రెడ్డి (65) తన యాక్టీవా స్కూటీ (టీఎస్ 07ఎఫ్ వై 8209) ఉన్న వాహనంపై యాచారం నుంచి మాలువైపు వెళుతున్నాడు. మాల్ మైసమ్మ గుడి దగ్గరకు రాగానే నిర్లక్ష్యంగా అతివేగంతో దేవరకొండ డిపో బస్సు (టీఎస్ యూపి 8484) డ్రైవర్ స్కూటీ మీద వెళ్తున్న రామ్ రెడ్డిని ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ సైదయ్య తెలిపారు. రైతు రామ్‌రెడ్డి మృతి చెందడంతో నందివనపర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-శంషాబాద్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాక సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్‌తో పాటు పార్టీ శంషాబాద్ మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డిని కలిసిన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం ఎంపీగా రంజిత్ రెడ్డి సమర్ధవంతంగా పనిచేశారని వెల్లడించారు. విద్యావంతుడు, అనుభవిజ్ఞుడైన ఆయన రాబోవు ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తన్వి రాజ్, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు కె. చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ శ్రీనివాస్, జుర్కి రమేష్ పటేల్, ధనపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమం కోసమే ప్రజా పాలన

- మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. కొడంగల్ మున్సిపల్‌లోని పదోవ వార్డులో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందనీ, ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో పథకాలను అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అధికారుల చుట్టూ ఎన్నో ప్రదక్షిణలు చేసినా పనులు కాలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే అధికారులు వచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే ప్రజాపాలన నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సరోజ, కౌన్సిలర్ శంకర్ నాయక్,



మురారి వశిష్ట, మైనార్టీ సెల్ నాయకులు ఆసిఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం. గౌసన్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పై అవిశ్వాసానికి సిద్ధమైన కౌన్సిలర్లు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు కౌన్సిలర్లు సిద్ధమయ్యారు. శుక్రవారం తుర్కయంజాల్లోని ఓ ఫామ్ హౌస్‌లో 18మంది కౌన్సిలర్లు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన 18 మంది కౌన్సిలర్లు ఒకే తాటిపైకి వచ్చి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్‌ను ఎన్నుకునే సమాలోచన చేశారు. కొన్ని కారణాలతో గైహాజరు అయిన నలుగురు కౌన్సిలర్లు కూడా వారికే మద్దతుగా లభించే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు కోశిక ఐలయ్య, కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్స్ కాకుమాను సునిల్, బాలప్ప, కంబాలపల్లి ధన్ రాజ్, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, కుంట ఉదయ్ శ్రీ గోపాల్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, రొక్కం అనిత చంద్ర శేఖర్ రెడ్డి, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయనంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, తాలపల్లి సంగీత మోహన్‌గుప్తా, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరీ అనురాధ దర్శన్, కొంద్రు మల్లేష్, కో-ఆప్షన్ సభ్యులు కాకుమాను చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం..పేదల నేస్తం

- ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్

నవతెలంగాణ-కొడంగల్



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నేస్తంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ స్పష్టం చేశారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని రుద్రారం, పాటిమీది పల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలో అభయ హస్తం పథకాల దరఖాస్తులను అధికారులతో కలిసి ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మధ్యకు వచ్చి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సహాయం రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందన్నారు. మహాలక్ష్మితో మహిళలు కుటుంబాన్ని నడిపేందుకు నెలకు రూ.2500 లు ఇచ్చే కార్యక్రమం మొదలవుతుందని, 200 యూనిట్ల గృహజ్యోతి ఉచిత విద్యుత్, రైతు భరోసా క్రింద ఎకరానికి రూ.15 వేలు, కౌలు రైతుకు రూ.12 వేలు అందించనున్నట్టు తెలిపారు. చేయూత కింద రూ.4 వేల నెలవారి పింఛన్ అందించి ప్రభుత్వం మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. పేదవారికి ఇండ్లు ఇచ్చే కార్యక్రమంలో ఏ ఒక్క పేదవాడు కూడా ఇండ్ల లేకుండా ఉండొద్దనీ, గౌరవంగా ఉండాలనేదే గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల పథకమని అన్నారు. ప్రజాపాలనతో ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకుంటారనీ, ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ విజయ్ కుమార్, సర్పంచులు వెంకటలక్ష్మి, బాలమణి, ఎంపీ ఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హుస్సేన్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రకాష్‌రాజ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందిస్తాం

- మండల ప్రత్యేక అధికారి చక్రపాణి



నవతెలంగాణ-తాండూర్ రూరల్

అర్హులందరికీ ఆరుగ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలని తాండూరు మండల ప్రత్యేక అధికారి చక్రపాణి అన్నారు. శుక్రవారం. తాండూరు మండలంలోని ఎల్మకన్న గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి చక్రపాణి మాట్లాడుతూ అర్హులందరూ ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఆరవ తేదీ వరకూ ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు ఏర్పాటు చేస్తామనీ, ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగమణి, తహసీల్దార్ తారాసింగ్, మండల పంచాయతీ అధికారి రతన్‌సింగ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు బాగా చదువుకోవాలి

- సర్పంచ్ గడుసు అశ్విని సుధాకర్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని దొంతం పల్లి గ్రామ సర్పంచ్ గడుసు అశ్విని సుధాకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని దొంతంపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ఇక్ఫాయి బిజినెస్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ కోసం ఇఫ్ఫాయ్ బిజినెస్ స్కూల్ ఎంబీఏ విద్యార్థులతో నిర్వహించిన సంకల్ప క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణ గోడలకు కొత్త రంగులు వేసి సుందరీకరించారు. విద్యార్థినీలకు శానిటైజర్ సభ్యులు స్టేషనరీ, కిడ్స్ బొమ్మలు వాటి సామాగ్రిని విద్యార్థులకు బహుకరించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఇక్ఫాయి ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్ఎస్ గణేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ఫాయి విద్యార్థుల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి, డైరెక్టర్ ప్రొఫెసర్ వేణుగోపాల్, ప్రొఫెసర్ సింధుజ, గ్రామ కార్యదర్శి, సంకల్ప సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ యాదవ్, జంగయ్య తదితరులు ఉన్నారు.







బోటిగూడ గ్రామ పంచాయతీ ఏర్పాటు కోసం స్పీకర్‌కు వినతి



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని బోటిగూడ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామేన బీంభరత్ ఆధ్వర్యంలో స్పీకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ బోటిగూడ గ్రామం, రామంజపూర్ గ్రామానికి అనుబంధంగా ఉందని తెలిపారు. ఈ రెండు గ్రామాల మధ్య దూరం రెండు కిలోమీటర్లు ఉంటుందన్నారు. దీంతో పరిపాలన సౌలభ్యం లేక ఏ చిన్న సమస్య వచ్చినా రామంజపూర్ గ్రామానికి వెళ్లి రావడానికి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. గ్రామ ప్రజలకు జరుగుతున్న పరిపాలన ఇబ్బందులను గుర్తించిన రామంజపూర్ గ్రామపంచాయతీ బోటి గూడ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని 2022 డిసెంబర్‌లో తీర్మానించినట్టు తెలిపారు. గత తెలంగాణ ప్రభుత్వం 500 జనాభా ఉన్న గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పటికీ బోటి గూడ గ్రామం ప్రత్యేక కారణాల వల్ల గ్రామ పంచాయతీగా మారలేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, జిల్లా కలెక్టర్, మంత్రి సీతక్కకు కూడా వినతి పత్రాలు అందజేశామన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు తమ ఊరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటుకు అనుకూల పరిస్థితులను వివరించినట్టు తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భిక్షపతి, సురేష్, నరసింహ యాదవ్, యాదగిరి గౌడ్, శంకర్, శ్రీశైలం, బాల్‌రాజ్, పాండు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




నవతెలంగాణ-శేరిలింగంపల్లి

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు తెల్లాపూర్‌లోని పూలే అంబేద్కర్ ఫిలోసపికల్ సెంటర్, అమృతమ్మ సత్తయ్య ఎడ్యూకేషన్ సొసైటీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని బహుజన స్టూడెంట్స్ ఫ్రంట్ సంఘం విద్యా ర్థులు పాల్గొని, భీమా కోరేగావ్ వీరుల స్ఫూర్తిగా ఏర్పాటు చేసిన విజయ స్థూపాన్ని, ఆ మహోన్నత యుద్ధంలో అమరులైన 22 మంది మహీ వీరులను తలుచుకుంటూ శౌర్య దివాస్‌ను ఘనంగా అస్కెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ విజయోత్సవ వేడుకల్లో బీఎస్ఎఫ్ నాయకులు రమేష్, రవితేజ, దివాకర్, అంజి, విమల, త్రివేణి, ప్రసన్న చందు, మధు, ఇందు, పావని, జగదీష్, తదితరులు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాపెట్ యాజమాన్యం బాలబోయిన సుదర్శన్, మణికంఠ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ డాటా ఎంట్రీలు ప్రారంభం

- శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రజాపాలన కార్యాక్రమంలో భాగంగా ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీలు ప్రారంభించినట్టు శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ డాటా ఎంట్రీల దరఖాస్తులను ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28 నుంచి జనవరి 3వ తేదీ వరకు గ్రామసభలు జరిగాయన్నారు. ప్రజా పాలనలో సంక్షేమ పథ కాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించినట్టు తెలిపారు. దర ఖాస్తులు తీసుకోవడానికి చివరి తేదీ జనవరి 6వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఈ తేదీలోగా లబ్దిదారులు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. శంకర్‌పల్లి మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో ఐదవ తేదీ వరకు అన్ని గ్రామాల్లో కలిపి 14000 పైగా దరఖాస్తులు వచ్చాయనీ, ఆ దరఖాస్తులు అన్నిం టినీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్టు చెప్పారు. అంతకుముందు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీతా, సూపరిం టెండెంట్ రవీందర్, గ్రామ కార్యదర్శిలు, కంప్యూటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

